# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 11 | పేజీలు: 5 | వెల: రూ.4/- | శనివారం 30 ఆగస్టు 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## ఓబులాపురం కేసులో సుప్రీంలో శ్రీలక్ష్మి పిటిషన్

### హైకోర్టు ఆదేశాలపై స్టే విధించిన సుప్రీం

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

ఓబులాపురం అక్రమ మైనింగ్ వ్యవహారంపై ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. దీనిపై విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం కేసులో మరోసారి వాదనలు విని నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టుకు సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వాదనల అనంతరం.. ఇటీవల హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని, ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.



## సుప్రీం జడ్జిలుగా

# జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీ

### ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బి.ఆర్.గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై

..మిగతా 2లో

## జీఎస్టీ సవరణల నష్టాన్ని

# కేంద్రమే భరించాలి




### రాష్ట్రాల ఆదాయం దెబ్బతినకుండా చూడాలి

### జీఎస్టీ కౌన్సిల్ భేటీలో పలు రాష్ట్రాల ఆర్థికమంత్రుల డిమాండ్

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

కేంద్రం వస్తు సేవల పన్ను జిఎస్‌టి రేటు నిర్మాణాన్ని సవరించడంతో ఆదాయ నష్టాన్ని ఎదుర్కొంటున్న రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు శుక్రవారం డిమాండ్ చేశాయి. జిఎస్‌టి రేటు నిర్మాణ సవరణ ప్రతిపాదనతో రాష్ట్రాలకు సుమారు రూ. 1.5కోట్ల నుండి రూ. 2 లక్షల కోట్ల వరకు ఆదాయ నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నాయి. ఎనిమిది రాష్ట్రాలైన హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, కర్నాటక, కేరళ,పంజాబ్, తమిళనాడు, తెలంగాణ మరియు పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ఆర్థికమంత్రులు సెప్టెంబర్ 3 మరియు 4 తేదీల్లో జరిగే తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో తమ ప్రతిపాదనను సమర్పించాలని నిర్ణయించారు. రేటు- నిర్మాణ సవరణ, ఆదాయ నష్టాన్ని సమతుల్యం చేయడానికి అల్ట్రా లగ్జరీ, సిగరెట్ వంటి వస్తువులపై ప్రతిపాదిత 40శాతం రేటుతో పాటు అదనపు సుంకాన్ని విధించాలని సూచించాయి. ఈ లెవీ నుండి వచ్చే ఆదాయాన్ని రాష్ట్రాల మధ్య పంపిణీ చేయాలని ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు డిమాండ్ చేస్తున్నాయి. ఆదాయ భద్రతను లెక్కించడానికి బేస్ ఇయర్‌ను 2024-25గా నిర్ణయించాలని ఎనిమిది రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. ప్రతిపాదిత అదనపు లెవీ విధించిన తర్వాత కూడా లోటు ఉంటే, కేంద్ర ప్రభుత్వం అదనపు లెవీ భవిష్యత్ రసీదులకు బదులుగా సెక్యూరిటీ- కల్పించబడిన రుణాలను సేకరించాలని

..మిగతా 2లో



## విద్యాసంస్థల్లో...

# ఫేషియల్ రికగ్నైజేషన్

### ఇక పప్పులుడకవ్..

### రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

తెలంగాణలో విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక సార్లు ప్రకటించిన రేవంత్ సర్కార్.. ఆ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. దానిలో భాగంగానే.. విద్యాశాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి.. తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వ బడుల్లో బోధన విషయంలో సరికొత్త విధానంతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు నుంచి విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో నిర్మాణాలను వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన

..మిగతా 2లో

## జపాన్, భారత్

# కలిస్తే అద్భుతాలే



### టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం

### ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని

### త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ

..మిగతా 2లో



# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

### స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరుకానున్న రాజాసింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతానని గోషా మహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండిపెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కువ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లాడాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన

..మిగతా 2లో

# సరూర్‌నగర్‌లో మరో భర్త హంతకురాలు

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే ఉదయం) ఈ మధ్యకాలంలో ప్రియుడితో కలిసి భర్తలను హతమారుస్తున్న భార్యల కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా అలాంటి ఘటన మరోటి చోటుచేసుకుంది. కొందరు పెళ్లికి ముందు ప్రేమ వ్యవహారం కారణంగా భర్తలను హత్య చేస్తుంటే.. మరికొందరు పెళ్లి తర్వాత వివాహేత సంబంధం పెట్టుకొని భర్తలను కడతేరుస్తున్నారు. తాజాగా నగరంలోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి దారుణమే చోటు- చేసుకుంది. కోదండ రామ్‌నగర్‌లో ప్రియుడు హరీశ్‌తో కలిసి భార్య.. భర్తను చంపేసింది. నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్, చిట్టిలకు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం వీరిద్దరు హైదరాబాద్.. సరూర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు. శేఖర్ ప్రైవేటు- డ్రైవర్ కాగా.. చిట్టి ఇళ్లలో పని చేసేది. తాజాగా భర్త శేఖర్ వివాహేతర సంబంధం గురించి చిట్టిని నిలదీయడంతో అతన్ని హత్య చేయాలని కుట్ర పన్నింది. అర్ధరాత్రి ప్రియుడు హరీశ్‌ని ఇంటికి పిలిపించి నిద్రలో ఉన్న భర్తను హత్య చేసింది. ఆ తర్వాత 100కు ఫోన్ చేసి నిద్రలోనే భర్త చనిపోయాడని భార్య చెప్పింది. అయితే పోలీసులకు భార్యపై అనుమానం రావడంతో తమదైన




శైలిలో ప్రశ్నించారు. దీంతో విచారణలో భార్య చిట్టి నేరం అంగీకరించింది. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న చిట్టి ప్రియుడు హరీశ్ గురించి పోలీసులు గాలిస్తున్నారు.



## సుప్రీం జడ్జిలుగా జస్టిస్
# అరాధే, జస్టిస్ పంచోలీ

మొదటి పేజీ తరువాయి...

ఆసభ్యుల్లో ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ- జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీంకోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు. 4:1 మెజారిటీ-తో కొలీజియం ఆగస్ట్ 25న జస్టిస్ అరాధేతో పాటు- జస్టిస్ పంచోలిని సిఫారసు చేసింది. సుప్రీంకోర్టుకు వారి నియామకాన్ని 48 గంటల్లోనే, ఆగస్ట్ 27న ప్రకటించారు. జస్టిస్ పంచోలీ 1968, మే 28న అహ్మదాబాద్‌లో జన్మించారు. 2016 జూన్‌లో గుజరాత్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 జులైలో ఆయన పాట్నా హైకోర్టుకు బదిలీ కాగా 2025 జులై 21న పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. జస్టిస్ అరాధే 1964లో జన్మించారు. 2009 డిసెంబర్‌లో మధ్యప్రదేశ్ అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2011 ఫిబ్రవరిలో హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2016లో జమ్మూకాశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2018లో మే నుండి ఆగస్ట్ వరకు మూడు నెలల పాటు- దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. జస్టిస్ అరాధే కర్ణాటక హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2022 అక్టోబర్ వరకు దాని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు. 2023 జులైలో తెలంగాణ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు అనంతరం 2025 జనవరి 21న బాంబే హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల జాబితాలో జస్టిస్ అరాధే మూడవ స్థానంలో ఉన్నారు. జస్టిస్ పంచోలి 19వ స్థానంలో ఉన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల నిమిత్తం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్షా

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

గ్రామ పంచాయతీ ఎన్నికల - 2025 నిర్వహణ పై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి కలెక్టరేట్ వి.సి.కాన్ఫరెన్స్ హాల్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయనైనదని, వార్డుల వారీగా, గ్రామ పంచాయితీ ఓటర్ల జాబితా షెడ్యూల్ పై అవగాహన కల్పించారు. మండల స్థాయి లో నేడు 30.08.225 న వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గురువారం (28.8.25) న ముసాయిదా వార్డ్ వారిగా ఓటర్ల జాబితా జాబితా గ్రామ పంచాయతీలు,మండల పరిషత్ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగినదని, జాబితాలో ఏమైన అభ్యంతరాలు ఉన్నచో ఆగస్టు 28 నుండి ఆగస్టు 30 వ తేదీ సాయంత్రం లోగా ఎం.పి.డి. ఓ కార్యాలయం లో లిఖిత పూర్వకంగా అభ్యంతరాలను తెలపాలని, అభ్యంతరాలను స్వీకరించిన ఎంపీడీవో లు పరిశీలించి తగు సవరణలు చేసి తుది జాబితా ప్రచురణ జై జిల్లా పంచాయితీ అధికారికి సమర్పించాలని, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితా జిల్లా కలెక్టర్ కు ఆమోదం కొరకు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2 న వార్డ్ వారిగా తుది ఫోటో ఓటర్ జాబితాను ప్రచురించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డి.పి.ఓ పార్థ సారథి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



## గణేష్ ఉత్సవాల్లో విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు

### అత్యధిక సార్లు పట్టుబడ్డ 32 మంది మద్యం బాబులకు పట్టణ సీఐ వెంకటయ్య కౌన్సిలింగ్

### ప్రజల శ్రేయసు కొరకు నిరంతరం శ్రమిస్తాం: పట్టణ ట్రాఫిక్ ఎస్సై సాయిరాం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 30 (నమస్తే ఉదయం)

గణేష్ ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జనం వరకు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని సూర్యాపేట పట్టణ సీఐ వెంకటయ్య సూచించారు.సూర్యాపేటలో గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.ఇందులో భాగంగా అత్యధిక సార్లు మద్యం సేవించి పట్టుబడిన వారిని ఈరోజు స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి సీఐ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. మద్యం సేవించి మద్యం మత్తులో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని తెలిపారు.అదేవిధంగా ఊరేగింపుల సమయంలో భక్తి గీతాలు, శాంతి సందేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు మాత్రమే నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరు తన వంతు బాధ్యత వహించాలని సూచించారు. ఇతర మతస్తుల మనో భావాలను దెబ్బతీయకుండా, సోదరభావంతో పరస్పర గౌరవంతో ఉత్సవాలు జరపాలని సూచించారు. . ఇతరులను రెచ్చగొట్టే ప్రసంగాలు, నినాదాలు, పాటలు, వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు అత్యధిక సార్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ 32 మందికి ఈరోజు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు సీఐ తెలిపారు.




## జీఎస్టీ సవరణల నష్టాన్ని
# కేంద్రమే భరించాలి

మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాలు తమ ప్ర తిపాదనలో పేర్కొన్నాయి. సమావేశం అనంతరం ఎనిమిది రాష్ట్రాల ఆర్థికమంత్రులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కాపాడాలని వారు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలకు నష్టం కలిగితే.. ప్రజలు, అభివృద్ధి పనులు ప్రభావితమవుతాయని, రాష్ట్ర స్వయంప్రతిపత్తికూడా దెబ్బతింటుందని అన్నారు. ప్రతి రాష్ట్రం ప్రస్తుత జిఎస్‌టి ఆదాయంలో 15-20శాతం నష్టపోతున్నట్లు- అంచనా వేశామని కర్నాటక ఆర్థికమంత్రి కృష్ణబైరె గౌడ తెలిపారు. 20శాతం ఆదాయనష్టం దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్మాణాన్ని తీవ్రంగా అస్థిరపరుస్తుందని అన్నారు. ఆదాయం స్థిరీకరించే వరకు రాష్ట్రాలకు ఐదేళ్ల పరిహారం చెల్లించాలని సూచించారు. జిఎస్‌టి అమల్లోకి వచ్చినపుడు ఆదాయ తటస్థ రేటు 14.4శాతం ఉందని, తర్వాత పన్ను రేటు నిర్మాణ సవరణ తర్వాత నికర పన్ను రేటు 11శాతానికి తగ్గింది. జిఎస్‌టి రేట్లను తగ్గించడం, స్లాబ్‌లను సవరించడం అనే కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత ప్రతిపాదనతో నికర పన్ను రేటు- 10శాతానికి పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రేటు నిర్మాణ సవరణకు తాము అంగీకరిస్తున్నామని, అయితే రాష్ట్రాలకు పరిహారం చెల్లించాలని హిమాచల్ ప్రదేశ్ సాంకేతిక విద్యమంత్రి రాజేష్ ధర్మాని పేర్కొన్నారు. రేటు- నిర్మాణ సవరణ ప్రయోజనాలు సామాన్యులకు చేరేలా, లాభాలను గుర్తించేందుకు ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని పంజాబ్ ఆర్థికమంత్రి హర్పాల్ సింగ్ చీమ డిమాండ్ చేశారు.

## జపాన్, భారత్
# కలిస్తే అద్భుతాలే

మొదటి పేజీ తరువాయి...

మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## విద్యాసంస్థల్లో...
# ఫేషియల్ రికగ్నైజేషన్

మొదటి పేజీ

తరువాయి...
వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన బిల్లులు త్వరితగతిన చెల్లించాలని ఆదేశించారు. ఇక విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.





# రేవంత్ రెడ్డికి ఒవైసీ సోదరుల విన్నపం

హైదరాబాద్, ఆగస్టు 29 (నమస్తే ఉదయం)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరఫున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.




# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

మొదటి పేజీ తరువాయి...

ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు. లేకుంటే చచ్చినా.. మళ్లీ ఆ పార్టీలోకి వెళ్లనని ఆయన కరాకండిగా చెప్పారు. ఇక పార్టీలోని పలువురు ఎంపీలు తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఒక్క ఎమ్మెల్యేను సైతం గెలిపించలేకపోయారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు, బీసీ బిల్లులపై అసెంబ్లీ సమావేశాలు అనేది కేవలం ప్రజల నుంచి దృష్టి మరల్చడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తీసేయాలని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అంశాన్ని దమ్ముంటే సీబీఐకి అప్పచాలంటూ రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సవాల్ విసిరారు.

# ప్రొఫెసర్ల పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలకు పెంచొద్దు

## వ్యవసాయ వర్శిటీ విద్యార్థులు



ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వినతి పత్రం అందచేస్తున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు

బుద్వేల్, ఆగస్టు 29(నమస్తే ఉదయం) : 65వద్దు.. ..60 ముద్దు, పాలిటిక్స్ వద్దు.. పాఠాలు ముద్దు, రీసెర్చ్ మీద దృష్టి పెట్టు.. నూతన వంగడాలను కనిపెట్టు, విద్యార్థులకు వ్యవసాయ విద్య ను అందించు, రైతులకు వ్యవసాయ విస్తరణ సేవలను అందించు అంటు వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు శుక్రవారం రాజేంద్రనగర్ లో నిరసన కు దిగారు. విద్యార్థి సంఘాల నాయకులు రాజ్ కుమార్, కవిరాజు, శంకర్ నాయక్, లోకేశ్, శ్రావణి. నవ్య, ప్రసాద్, మునీర్, భాను తదితరులు మాట్లాడారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ ల పదవీ విరమణ వయస్సు ఎట్టి పరిస్థితుల్లో పెంచొద్దు అంటు డిమాండ్ చేస్తు వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి వనతి పత్రం అందజేశారు. వర్శిటీలో పాఠాలు చెప్పాల్సిన ప్రొఫెసర్లు పాలిటిక్స్ చేస్తు నల్ల బ్యాడ్జీలు ధరించడం హస్యాస్పదమన్నారు. టాసా అనే పేరు మీద ప్రతి రోజు యూనివర్శిటీ అధికారులను కలుస్తు వర్శిటీ పరిపాలన సక్రమంగా జరుగకుండ అడ్డు పడటం బాధాకరమన్నారు .ప్రొఫెసర్లు తమ పర్సనల్ ఎజెండా కోసు వర్శిటీ అధికారులపై లేని పోని ఆరోపణలు చేయడం తగదన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వర్శిటీలలో పనిచేసే ప్రొఫెసర్ల పదవీ విరమణ 60 నుంచి 65కు పెంపు అనేది కేవలం ట్రేడిషనల్ యూనివర్శిటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేస్తు జీవో విడుదల చేసిందన్నారు. ఆం దులోను టెక్నికల్ వర్శిటీలైన అగ్రికల్చర్, హార్టికల్చర్, వెటర్నరీ యూనివర్శిటీలకు వర్థించదని స్పష్టం చేసినా కూడా ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా అటు వర్శిటీని, ఇటు ప్రభుత్వాన్ని తప్పుదారి పట్టిస్తు దొడ్డిదారిలో పదవీ విరమణ వయసు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పీజీ, పీహెచ్ డీ లు చేసి దాదాపు 35 నుంచి 49సంవత్సరాల వయస్సు పై బడిన మాకు ఉద్యోగాలు రాకుండ, నోటిఫికేషన్లు వేయకుండ ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తు వర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్మెంట్ జరుగకుండ అడ్డుకోవడం అన్యాయం అన్నారు.



## మార్కండేయ నగర్‌లో ఘనంగా గణేష్ నవరాత్రులు


రాజేంద్రనగర్, ఆగస్టు 29(నమస్తే ఉదయం) మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండలంలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పూజా కార్యక్రమాలలో మహిళలు భారీ సంఖ్య లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. పూజా కార్యక్రమాలలో విడెం రమేష్, రావుల నవీన్, భాస్కర్, వర్కాల చందు, మామిడిశెట్టి శ్రీనివాస్, కైరంకొండ శంకర్, పరమేష్, సాయి, శ్రేయన్, ఆర్ధిక్, లలిత, పద్మమ్మ, యాదమ్మ, లత, అరుణ, గంజి ధనలక్ష్మి, సావిత్రి, విజయ, తదితరులు పాల్గొన్నారు.




గణేష్ నిమజ్జన చెరువును సందర్శించిన సీజీఎం పాండియా నాయక్

## గణేష్ నిమజ్జనంలో జాగ్రత్తలు పాటించాలి: సీజీఎం పాండ్యా నాయక్

రాజేంద్రనగర్, ఆగస్టు 28 (నమస్తే ఉదయం) గణేష్ నిమజ్జన సందర్భంగా మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని విద్యుత్ సిజిఎం పాండ్య నాయక్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తి కుంటను ఎస్ ఈ శ్రీ రామ్మోహన్, డి రత్నాకర్ రావు, భాస్కరరావు లత కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పాండ్యా నాయక్ మాట్లాడుతూ... మండపాల నిర్వాహకులు నిమజ్జన ఊరేగింపు సమయంలో విద్యుత్ అధికారులకు సమాచారం అందించాలని అప్పుడే అధికారులు జాగ్రత్తలు తీసుకోవటానికి ఏర్పాట్లు చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



అడవి పండ్లు



డాక్టర్ ఎం పద్మయ్య

## ఆదరణ కరువైన అడవి పండ్లు పుస్తకావిష్కరణ నేడు: డాక్టర్ ఎం. పద్మయ్య

బుద్వేల్, ఆగస్టు 29(నమస్తే ఉదయం): ఆధరణ కరువైన అడవి పండ్లు, పోషక, ఆయుర్వేద నిధులు ...అనే పుస్తకాన్ని ఈ నెల 30న మద్యాహ్నం మూడు గంటలకు రాజేంద్రనగర్ ఉద్యాన కళాశాల సెమినార్ హాల్ లో ఆవిష్కరించనున్నట్లు గ్రంధ కర్త ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పద్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఎఫ్ఎస్ అధికారి సి.అచలేం దర్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ ప్రియాంక వర్గీస్, ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి, మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్, నాబార్డు విశ్రాంత సీజీఎం పి.మోహనయ్యతో పాటు పలువురు ప్రముఖులు హాజరౌతారన్నారు. అడవి లో లభించే అనేక రకాల పండ్లు, వాటి పోషక విలువల గురించి ఈ పుస్తకులో రాయడం జరిగిందన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుని కి గాయాలు

బుద్వేల్, ఆగస్టు 29(నమస్తే ఉదయం): రోడ్డు దాటుతున్న వృద్ధుని గూడ్స్ ఆటో ఢీ కొట్టడంతో ఆయన తీవ్ర గాయాలకు గురైనాడు. ఈ సంఘటన శుక్రవారం మైలార్దేవుపల్లి లో జరిగింది. శ్రీరాంనగర్ కు చెందిన తిరుపతయ్య (85), మద్యాహ్నం నడుచుకుంటు మైలార్ దేవుపల్లి వచ్చాడు. రోడ్డు దాటుతుండగా గూడ్స్ ఆటో వచ్చి అతన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన కు తీవ్ర గాయాలైనాయి. మైలార్దేవుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని గాయపడ్డ వృద్ధుణ్ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఆటో డ్రైవర్ ను అరెస్ట్ చేశారు. కేసు దర్యాప్తు లో ఉంది.



రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ తిరుపతయ్య



బుద్వేల్‌లో ఏకదంతున్ని దర్శించుకున్న బస్తీ పెద్దలు



బుద్వేల్ లో.....



రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ లో....

**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్, రాజేంద్రనగర్ బస్తీలలో ప్రతిష్టించిన గణనాధులను భక్తులు దర్శించుకున్నారు**



మత్తు మాత్రలు కలిగి ఉన్న వ్యక్తి ని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

## మత్తు మాత్రలు కలిగి ఉన్న ఒకరి అరెస్ట్

బుద్వేల్, ఆగస్టు 29 (నమస్తే ఉదయం) : మత్తును కలిగించే నేత్రజపం 10 ఎంజీ అనే 1.14 కిలోల బరువు ఉన్న 2010 మాత్రలను శుక్రవారం ఉప్పర్పల్లిలో శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్ పెక్టర్ గంద్ర దేవేందర్ రావు నేతృత్వంలో స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహరాష్ట్ర ప్రాంతనికి చెందిన నాడే బిర్జు (37) ప్రస్తుతం మల్లేపల్లిలో నివాసం ఉంటున్నాడు. కర్ణాటక నివాసి ప్రస్తుతం మల్లేపల్లిలో నివాసం ఉంటున్న నాగరాజు నుంచి ఈ నేత్రజపం మాత్రలను తెప్పించాడు. గంజాయి సేవిస్తే నిషా రాని వారికి ఈ మాత్రలు నిషా కోసం విక్రన్నస్తున్నట్లు విచారణలో తెలుసుకున్నారు. ఈ కేసు లో నాడు బిడ్డు ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

# నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



నిమజ్జన ఏర్పాట్లను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలసి పరిశీలిస్తున్న గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి లు



పత్తి కుంట వద్ద వినాయకుల నిమజ్జన కార్యక్రమంలో వై శ్రీధర్, సామ ఇంద్రపాల్ రెడ్డి

బుద్వేల్, ఆగస్టు 29(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ పత్తికుంట లో శుక్రవారం నిమజ్జన ఏర్పాట్లను వివిధ శాఖల అధికారులు, గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిధులు పరిశీలించారు. వినాయకులను ప్రతిష్టించి మూడవ రోజు కావడంతో శుక్రవారం అనేక విగ్రహాలు పత్తికుంట లో నిమజ్జనానికి వచ్చాయి. ఏర్పాట్లను గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.సురేందర్ రెడ్డి, , రంగారెడ్డి జోన్ విద్యుత్ సీజీఎం పాండియా నాయక్, ఎస్ఈ శ్రీరామ్మోహన్, డీఈ రత్నాకర్ రావు, బాస్కర్ రావు , సత్యనారాయణ లు పరిశీలించారు. ప్రజలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ గణేశ్ ఉత్సవ సమితి ప్రతినిదులు వై.శ్రీధర్, సామ ఇంద్ర పాల్ రెడ్డి లు దగ్గరుండి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.



పత్తి కుంట వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న విద్యుత్ అధికారులు



విగ్నేశ్వరుడికి పూజలు నిర్వహిస్తున్న విద్యుత్ సిబ్బంది


## కాటేదాన్ విద్యుత్ కార్యాలయంలో మూడో రోజు ఘనంగా గణేష్ నవరాత్రి పూజలు

రాజేంద్రనగర్, ఆగస్టు 28 (నమస్తే ఉదయం) కాటేదాన్ విద్యుత్ కార్యాలయంలో నెలకొల్పిన శ్రీ విఘ్నేశ్వరుడికి అధికారులు సిబ్బంది ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం గణనాథుడికి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ రాజారావు, లైన్ మాన్ శామ్యూల్, సిబ్బంది కృష్ణారెడ్డి, గౌస్, రాజశేఖర్, అర్జున్ రావు, లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్, శివారెడ్డి, రాములు, వెంకట్ రాములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ అండ్ అవుట్సోర్సింగ్ ఉద్యోగులను
# వెంటనే పర్మినెంట్ చేయాలి: సీఐటీయు



గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29(నమస్తే ఉదయం) కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అన్ని విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ గారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర అన్ని ప్రభుత్వ విభాగాలలో కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ పేరుతో ఉద్యోగ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం,వెంటనే వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.ఒప్పంద, పొరుగు సేవల పేరుతో చేస్తున్న శ్రమ దోపిడీని ఆపాలని,ఇకనైనా వారికి ఉద్యోగ భద్రత కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలోనే రిజిస్ట్రేషన్ విభాగంలో 2024 జనవరి నుండి ఇప్పటి వరకు వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, ఏస్సీ వసతి గృహ కార్మికులకు 10 నెలలు, బీసీ వసతి గృహ కార్మికులకు 6 నెలలు, ఎక్సైజ్, ల్యాండ్, వ్యవసాయ,భూగర్భ,ఇండస్ట్రీ విభాగాలలో ఐదు నెలలు,హార్టీ కల్చర్ విభాగంలో 4 నెలలు %×ఖూ ఋూా% ఉద్యోగులకు 3 నెలలు ఈ విదంగా అనేక ప్రభుత్వ విభాగలలో పని చేస్తున్న ఉద్యోగ కార్మికులు వేతనాలు రాక ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని ప్రభుత్వ విభాగలలో అధికారుల వేధింపులు సైతం పెరిగాయని అన్నారు.నెలల తరబడి వేతనాలు పెండింగ్ లో ఉంచడంతోపాటు రెన్యూవల్ కూడా చేయకుండా ఉద్యోగ, కార్మికులను అభద్రతాభావంలోకి నెట్టివేస్తున్నారని విమర్శించారు.ఇంటి అద్దెలు,కుటుంబ సభ్యుల విద్యా, వైద్య ఖర్చులకు రోజువారీ జీవనానికి అప్పులు తెచ్చుకొని జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.104 ఉద్యోగులకు కంటిన్యూషన్ ఆర్డర్ రాలేదని,గ్రామపంచాయతీ వర్కర్లకు మల్టీపర్పస్ విధానం పేరుతో అదనపు పని భారాలను మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పియఫ్ ని ఏజెన్సీ లు, ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయినట్లు ఉన్నదని నెలల తరబడి కార్మికుల ఖాతాలలో జమ చేయకుండా పెండింగ్ లో ఉంచిందని అన్నారు. %జుూ×% సక్రమంగా అమలు చేయకుండా అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. చేసిన కష్టానికి నెల జీతం కూడా సక్రమంగా ఇవ్వకపోతే ఉద్యోగ కార్మికులు తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ప్రశ్నించారు. అత్యున్నత న్యాయస్థానాల తీర్పులను సైతం పక్కకు పెట్టి ఒప్పంద,పొరుగు సేవల ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వాల తీరు సరైనది కాదన్నారు.రాష్ట్రం లోని కాంగ్రెస్ పార్టీ సైతం కార్పొరేషన్ల ద్వారా నెల నెల వేతనాలు అందిస్తామని, ఉద్యోగ కార్మికుల ఉద్యోగాలకు భద్రత కల్పిస్తామని తదితర అనేక హామీలను ఇచ్చిందని కానీ హామీలను అమలు పరచడం లేదని విమర్శించారు.అన్ని ప్రభుత్వ విభాగలలోని కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని,అంతవరకు కనీస వేతనం 26000 ఇవ్వాలని,అన్ని విభాగాల కార్మికులకు వెంటనే రెన్యువల్ ఉత్తర్వులు జారీ చేయాలని,పెండింగ్ లో ఉన్న పియఫ్ వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని,అన్ని ప్రభుత్వ విభాగాలలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని,సిబ్బందిని పెంచి అదనపు పని భారాలు తగ్గించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో కాంట్రాక్టర్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులను కలుపుకొని దీర్ఘ ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మన్న,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు దేవన్న, మన్యం,రఘు,నవీన్, శ్రీహరి, చందు మహేష్ తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ పీడర్ల ను ప్రారంభిస్తున్న సిజిఎం పాండ్యా నాయక్

## విద్యుత్ అభివృద్ధి పనులను ప్రారంభించిన సీజీఎం పాండియా నాయక్



శంషాబాద్, ఆగస్టు 28 (నమస్తే ఉదయం) శంషాబాద్ ఐ ఎన్ సి వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రస్తుతం ఉన్న 8 నుండి 12 మెగా వాట్ల కు సామర్థ్యాన్ని పెంచడం జరిగిందని సీజీఎం పాండియా నాయక్ తెలిపారు.శంషాబాద్ పట్టణంలో 40వేల విద్యుత్ విన్యాల దారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందజేస్తున్నామన్నారు. అందుకోసం కోటి 50 లక్షలు వేచ్చించడం జరిగిందన్నారు.అలిజా కోట్ విద్యుత్ సబ్టేషన్ సామర్థ్యం జనాభా కు సరిపోవడంలేదని అందుకోసం సామర్థ్యాన్ని పెంచడం జరిగిందన్నారు.చిన్న గొల్లండ, పెద్ద గొల్పోండ, రషీద్ గూడ, బహదూర్ గూడ, గ్రామ విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కోనారు. ఈ సబ్ స్టేషన్ కు అదనంగా కొత్త విద్యుత్ ఫీడర్ ఏర్పాటు చేయడం వల్ల వినియోగదారులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు.కవేలిగూడ, రామంజపూర్, మల్కారం విద్యుత్ విద్యుత్ వినియోగదారులు ఇబ్బందులకు గురి కాకుండా రెండు అదనపు విద్యుత్ ఫీడర్లను జరిగిందన్నారు.గణేష్ మండపాల నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలి గణేష్ మండపాల నిర్వాహకులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిజిఎం పాండ్యా నాయక్ సూచించారు. శంషాబాద్ విద్యుత్ డివిజన్ పరిధిలో ఆయన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ విద్యుత్ సర్కిల్ ఎస్ ఈ శ్రీరామ్ మోహన్, రాజేంద్రనగర్ విద్యుత్ డి ఈ రత్నాకర్ రావు, భాస్కరరావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రమేష్, అసిస్టెంట్ ఇంజనీర్ లు అప్సర్ భాష, సురేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ





గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 28 7నమస్తే ఉదయం) జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా అయిజ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక (బాలికల) పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 1990%-%1991 ఏడవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరఫున, పూర్వ విద్యార్థులలో ఒక్కరైన ఎం. శ్రీదేవి హాజరై, ఆమె ఆధ్వర్యంలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు మొత్తం 220 కొత్త స్పోర్ట్స్ డ్రెస్సులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. తిమ్మప్ప మాట్లాడుతూ %-%"మా విద్యార్థులకు సహకరించిన పూర్వ విద్యార్థులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. ఇలాంటి సహకారం విద్యార్థులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని అన్నారు. పూర్వ విద్యార్థిని ఎం. శ్రీదేవి మాట్లాడుతూ %- %"మాకు పునాది వేసిన మా పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహకారం అందిస్తాం" అని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రూపా రాణి, శ్రీదేవి, సుశీలమ్మ, లక్ష్మి ,విజయ్ కుమార్, మురళీధర్ రావు, లలితమ్మ లతో పాటు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన పూర్వ విద్యార్థులలో ఒకరైన ఎం. శ్రీదేవిని అందరూ అభినందించారు.

## సంస్కార్ పాఠశాలలో
# జాతీయ క్రీడా దినోత్సవం





గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (నమస్తే ఉదయం) గద్వాలలోని సంస్కార్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి డివైస్డిఓ జితేందర్ , జీడీఎఫ్ఏ అధ్యక్షుడు బండల వెంకట రాములు, ఫిజికల్ డైరెక్టర్ కె. ఆనంద్‌కుమార్ (అమరావతి), మరియు జీడీఎఫ్ఏ కార్యదర్శి విజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఫుట్బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండల వెంకట రాములు మాట్లాడుతూ... హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ ను స్మరించుకుంటూ విద్యార్థులు అన్ని రకాల క్రీడాల్లో ముందుండాలని సూచించారు. అనంతరం గు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని వివిధ క్రీడల్లో ఈవెంట్లను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యాసంస్థల చైర్మన్ వి. గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వి. శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ వి. మధులికా రెడ్డి, ప్రిన్సిపాల్ వి. సంధ్యా రెడ్డి విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు



## సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం
# విజయవంతం చేయండి

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29(నమస్తే ఉదయం) సెప్టెంబర్ 1, పెన్షన్ విద్రోహ దినం పాటించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు %×ఞూజ% సమీకృత భవన్ ఆవరణలో సోమవారం ఉదయం 11గంటల నుండి జోగులాంబ గద్వాల జిల్లా నందు సీపీయస్ విధానానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టుటకు లక్ష్మీనారాయణ, అడిషనల్ కలెక్టర్ కి టి జి ఈ జె ఏ సి అనుమతి కోరుతూ తరఫున నాగార్జున గౌడ్, చైర్మన్ రిక్వెస్ట్ లెటర్%-% ని అందజేయడం జరిగింది. అదేవిధంగా గద్వాల టౌన్ పోలీస్ శాఖ వారికి కూడా నిరసన కార్యక్రమానికి పోలీస్ శాఖ వారి తరఫున అనుమతి కోరుతూ కూడా వినతి పత్రం అందజేశారు. %- %సెప్టెంబర్ 1 న 33 జిల్లా కేంద్రాలలో కలెక్టరెట్ ప్రాంగణంలో ఉదయం 11 గంటల నుండి నిరసన ప్రదర్శన కార్యక్రమం ఉంటుందన్నారు.మధ్యాహ్నం 3 గంటల నుండి హైదరాబాద్ ఆర్ టి సి కళా భవనం, వి ఎస్ టి దగ్గర పాత పెన్షన్ సాధన పోరాట సభ జరుతుందని తెలిపారు.కావున జోగులాంబ గద్వాల జిల్లా లోని సి పి ఎస్ , ఓ పి ఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రజా ప్రభుత్వానికి మన పాత పెన్షన్ అమలు చేసే విధంగా మనం డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో టి ఎన్ జి ఓ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్ భీమన్న , జిల్లా కార్యదర్శి బీజపూర్ ఆనంద్ , కోశాధికారి విష్ణు, ఎన్జీవో అసోసియేట్ ప్రెసిడెంట్ కరణం నగేష్, రెవెన్యూ అసోసియేషన్ ప్రెసిడెంట్ కర్ణాకర్ , మురళి, బైరెడ్డి సుధాకర్ మస్తాన్, బద్రి నిసా బేగం, రహీం పరుశురాం, రాజేష్, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు ధ్యాన్‌చంద్ ఆదర్శప్రాయుడు



గద్వాల జిల్లా ప్రతినిధి ( అయిజ) ఆగస్టు 29(నమస్తే ఉదయం)క్రీడాకారులకు హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ఆదర్శమని అయిజ తహసీల్దార్ మంజుల పేర్కొన్నారు. శుక్రవారం ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా అయిజ మండలం ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్ లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ...భారతదేశానికి ఒలింపిక్స్‌లో తొలి బంగారు పతకం తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఒలింపిక్స్లో హాకీ క్రీడలో వరుసగా మూడు పతకాలు రావడానికి ముఖ్యభూమిక పోషించారని, అందుకే ఆయన జయంతిని భారతదేశం మొత్తం క్రీడాదినోత్సవంగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు.అనంతరం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏ.సోమశేఖర్ రెడ్డి అధ్యక్షతన అండర్ 14, 17 విభాగంలో మండల స్థాయి బాల, బాలికలకు ఖో - ఖో టోర్న మెంట్ ను అయిజ తహసీల్దార్ జ్యోతి ప్రారభించారు. ఈకార్యక్రమంలో అయిజ ఎంఈఓ రాముల దయాల్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పి. తిమ్మారెడ్డి, డి.బలరాం, జిల్లా ఎస్ జీఎఫ్ సెక్రెటరీ శ్రీనివాసులు, ఐజ మండల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ బషీర్ అహ్మద్ మరియు కోకన్వీనర్ సతీష్ కుమార్ , వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీడీలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధ ఆశ్రమాలు పరిశుభ్రంగా ఉండాలి

## జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్

జనగామ, ఆగష్టు 29(నమస్తే ఉదయం): జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి.విక్రమ్ జిల్లా కేంద్రంలోని గిర్నిగడ్డ లో ఉన్న రాజేశ్వరి సేవ సదన్ అనాధ వృద్ధ ఆశ్రమాన్ని శుక్రవారం సందర్శించారు.ఆశ్రమంలో ఉన్న వృద్ధులను పలకరించి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. భోజన వసతులు ఎలా ఉన్నాయి? టైం టు టైం పెడుతున్నారా, వృద్ధులకు ఎవరన్నా రక్తసంబంధీకులు ఉన్నారా, వారి పిల్లలు ఏం చేస్తున్నారు, ఈ ఆశ్రమంలో ఉండటానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధాప్య పెన్షన్ వస్తుందా అని అందరిని అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమములో దుర్వాసన ( బ్యాడ్ స్మెల్) రావటంపై అక్కడ ఉన్న సిబ్బంది, ఆశ్రమం నడుపుతున్న నిర్వాహక్కు రాలిని పిలిచి నేను మరొకసారి సందర్శిం చినప్పుడు ఇలాంటి( స్మెల్ )వాసన రాకూడదు అని హెచ్చరించారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంచారు అదేవిధంగా వయోవృద్ధుల చట్టాల(సీనియర్ సిటిజెన్ )గురించి వృద్ధులందరికి వివరించారు. అలాగే పిఎల్వీలు (పారా లీగల్ వాలంటీర్లు) ఈ వృద్ధాశ్రమంలో ఉన్న వారి యొక్క సమస్యలను, పూర్తి వివరాలను వ్రాతపూర్వకంగా సేకరించి డిఎల్ఎస్ఏ జనగామ కి అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి విక్రం తో పాటు రాజేశ్వరి సేవాసదన్ అనాధ ఆశ్రమము నిర్వాహక్కు రాలు రాజేశ్వరి , పి ఎల్వీలు శేఖర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.




అనాధ వృద్ధాశ్రమాన్ని సందర్శించిన జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్



# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

గద్వాల టౌన్: గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ మీనాక్షి మాట్లాడుతూ ౧ "ప్రతి విద్యార్థి జాతీయ సేవలో పాల్గొనాలని, కేవలం పాఠశాల విద్యనే కాదు, సమాజంలో మార్పును తీసుకొచ్చే బాధ్యత కూడా మనపై ఉందని" అన్నారు. అనంతరం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బి. జగన్మోహన్ లు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ప్రాధాన్యత, క్రీడలతో ఆరోగ్యం , జాతీయ సేవ యొక్క అనుబంధాన్ని విద్యార్థులకు వివరించారు.




# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 29(నమస్తే ఉదయం) గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో శుక్రవారం హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురసరించుకొని జాతీయ క్రీడాదినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పాఠశాల హెచ్ఎం డి.వెంకట్ నర్సయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. దేశంలోని క్రీడాకారులందరికీ ధ్యాన్‌చంద్ స్ఫూర్తి అని కొనియాడారు. ఆయనను ప్రతి ఒకరూ ఆదర్శంగా తీసుకొని దేశానికి పతకాలు సాధించే క్రీడాకారులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఈటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కేటిదొడ్డి మండలంలో ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

కేటిదొడ్డి, ఆగస్టు28 ( నమస్తే ఉదయం)కేటిదొడ్డి మండలంలోని ఉమిత్యాల తండా, తూర్పు తండా గ్రామాలలో నాటు సారాయి తయారీ చేస్తూ అమ్మకం చేస్తున్నారనే సమాచారం మేరకు గద్వాల ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులో నాటు సారాయి తయారీ కోసం సిద్ధంగా ఉంచిన బెల్లం పానకం ధ్వంసం చేశారు. సారా తయారీకి ఉపయోగించు బెల్లంపానకం లభించడంతో ఉమిత్యాల తండాకు చెందిన ఈరన్న, ఎన్.వలియా నాయక్, లక్ష్మీ, తూర్పు తండాకు చెందినఈ లక్ష్మీనాయక్, వెంకటేష్ నాయక్ లను శుక్రవారం కేటిదొడ్డి తహసీల్దార్ హరికృష్ణ, డిటి శివశంకర్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ వెంకటేష్, శివకృష్ణ మాట్లాడుతూ... మండలంలో ఎవరైనా నాటు సారాయి అమ్మిన, రవాణా వేసిన, తయారు చేసిన ఆ వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి బైండోవర్ చేసి అట్టి వ్యక్తులను ఒక సంవత్సర కాలం పాటు జైలుకు పంపడం లేదా ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడునని హెచ్చరించారు.

# విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా మసురం రాజేంద్ర ప్రసాద్ నియామకం



మసురం రాజేంద్ర ప్రసాద్

జనగామ ఆగస్ట 29 (నమస్తే ఉదయం): విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా కవి, ప్రముఖ చిత్రకారులు మసురం రాజేంద్ర ప్రసాద్ ను నియామించామని కళావేదిక చైర్మన్ కె.రమావతి శుక్రవారం పంపిన నియామకపత్రంలో పేర్కొన్నారు.ఒక ఆశయంతో సాహిత్యాభిలాషతో నిరంతర సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని తలంపుతో విశ్వ సాహితి కళావేదిక ప్రారంబించామని జనగామ జిల్లాకు అధ్యక్షుడిగా రాజేంద్ర ప్రసాద్ ను నియమించామని తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక, సమాజసేవ కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రమావతి తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ రమావతికి కృతజ్ఞతలు తెలిపారు. రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల జనగామ జిల్లా కవులు,కళాకారులు, కళా సాహితి సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి. కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు జి. కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరా చారి, తెరసం జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో, చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,కవులు మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, మ్యూజిక్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.



రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామంలో నిర్మాణం దశ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలన చేస్తున్నా కలెక్టర్

# నిర్మాణాలు ఇంకా వేగవంతం కావాలి

## ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక ఉచితం

## ఎప్పటికప్పుడు దశల వారీగా నగదు జమ

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, ఆగష్టు 29 (నమస్తే ఉదయం): నిరుపేదలకు సొంత ఇంటి కల సాకరం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జిల్లా లో వేగవంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. రఘునాథ్ పల్లి మండలం మేకలగట్టు గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను శుక్రవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ. నిర్మాణాలు త్వరితగతన పూర్తయ్యేలా చూడాలన్నారు.ఇంటి నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూడా ఉచితంగా ప్రభుత్వమే ఇస్తుందని, మేస్త్రిలు కూడా నిర్ణయించిన ధర ప్రకారం ఇల్లు కట్టాలని, ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు మేస్త్రి లకు ఎక్కువ ధర డబ్బులు ఇవ్వకూడదని అన్నారు.ఇళ్లు నిర్మించుకుంటున్న వారికి దశల వారీగా ప్రభుత్వం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. ఇసుక, మొరం తదితర సామాగ్రి విషయం లో ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. అనంతరం మేకల గట్టు నుండి జీబి తండా కి వెళ్లే రోడ్ వద్ద నిర్మించిన బ్రిడ్జి మీద విద్యుత్, వివిధ మరమ్మత్తు లను త్వరతిగతిన పూర్తి చేసి ప్రయాణికులకు వినియోగం లోకి తీసుకరావాలని ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలపాలి

## వివిధ పార్టీ ప్రతినిధులను కోరిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ, ఆగష్టు 29 ( నమస్తే ఉదయం): కలెక్టర్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని దానిపై అఖిలపక్ష పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ముసాయిదా ఓటర్ల జాబితా సిద్ధం చేయడం జరిగిందని, జిల్లాలోని వార్డులలో గ్రామపంచాయతీలలో ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రదర్శించడం జరిగిందన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 29,30 తేదీలలో అందచేయాలన్నారు.జిల్లాలో 12 మండలాలలోని 280 గ్రామపంచాయతీలలో 2534 వార్డులకు గాను 2534 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో మహిళా ఓటర్లు 2,02,906 ఉండగా పురుషులు 1,98,466 ఇతరులు 8 మొత్తంగా 4,01,380 ఓటర్లు ఉన్నట్లు తెలియజేశారు.

సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ లిస్ట్ రూపొందించడం జరుగుతుందన్నారు.

ఓటరు మార్పులు, చేర్పులు కూడా దరఖాస్తులు అందించవచ్చునన్నారు.

బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉన్నాయని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వివరించారు.

ఈ అఖిలపక్ష పార్టీ ప్రతినిధుల సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుండి బృంగి భాస్కర్, పి ప్రశాంత్ ,భారత రాష్ట్ర సమితి ప్రతినిధులుగా రావెల రవి, బి. నవీన్ నాయక్, బిజెపి నుండి ఏ.విజయభాస్కర్, సిపిఎం నుండి బి.వెంకట మల్లయ్య , సిపిఐ నుండి సాప్పరి సోమయ్య , టిడిపి టీ.అజయ్ కుమార్, ఆర్టిఏ సభ్యులు అభి గౌడ్ తదితరులు పాల్గొన్నారు



వివిధ పార్టీల ప్రతినిధులతో ముసాయిదా ఓటర్ల జాబితాపై సమావేశం లో మాట్లాడుతున్నా కలెక్టర్

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733